వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 28 అక్టోబర్ 2022

బ్యాంక్‌లో ఐదు లక్షల రూపాయలు కాజేశారని కలక్టరేట్ ఎదుట మహిళ దీక్ష

రామాపురం.అక్టోబర్ 27 ప్రభాతవార్త

తాను కువైట్‌లో ఉండగానే బ్యాంకు మేనేజర్‌తో కుమ్మక్కై తన పేరుతో ఉన్న ఐదు లక్షల పదమూడు వేల రూపాయలు అక్రమంగా కాజేశారని బ్యాంక్ మేనేజర్‌తో పాటు బాధ్యులయిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఒక మహిళ అన్నమయ్య జిల్లా కలక్టరేట్ ఎదుట గురువారం ఉద యం దీక్ష చేపట్టింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బండపల్లె గ్రామం వెంకటరెడ్డి గారి పల్లెకు చెందిన నక్కల నిర్మలకు చిట్వేలు మండలం సిద్దారెడ్డి గారి పల్లెకు చెందిన నక్కల నాగార్జునతో 2009లో వివాహమయింది. వీరి బాగోగులు గురించి ఆమె భర్త పట్టించుకోకపోవడంతో 2011లో జీవనోపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లింది. ఆమె సంపాదించిన డబ్బులను రైల్లే కోడూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో జమ చేస్తూ 2021 వరకు ఐదు లక్షల 13వేల రూపాయలు బ్యాంక్‌లో తన పేరిట జమ చేసుకున్నది. అయితే భర్త నాగార్జున బావ వెంకటేష్ కలసి రైల్వే కోడూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తో కుమ్మక్కై ఆమె పేరుతో ఏటిఎం కార్డు తయారు చేసి అకౌంట్‌లో ఉన్న డబ్బులు మొత్తాన్ని నిర్మల అనుమతి లేకుండా కాజేశారని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు గురువారం ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

ఏపీ మైనార్టీస్ కంపోనెంట్ చట్టం అమలుకై చర్యలు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కడప ఏడురోడ్లు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర సచివాలయంలో ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ యాక్ట్, 2022 అమలు చేసే దిశలో, 16 లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో గురువారం ఉప ముఖ్యమంత్రి మైనార్టీ మంత్రి అంజాద్‌బాషా సమావేశమై కాంపోనెంట్ చట్టం యొక్క అమలుకు సంబంధించి దిశా, దశ నిర్దేశం చేశారు. అలాగే రాష్ట్ర 2వ అధికార భాష ఉర్దూని క్షేత్ర స్థాయిలో ప్రత్యేకించి జిల్లా కలెక్టర్ ఆఫీసుల కాంపౌండ్‌లోని అన్ని కార్యాలయాలు, మండల స్థాయిలో తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలలో నేమ్ బోర్డులు, తెలుగు భాషతో సమానంగా ఉర్దూలో కూడా ఉండే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైమ్ మినిస్టర్ న్యూ 15 పాయింట్ ప్రోగ్రాం అమలుకు సంబంధించి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వెంటనే కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించడమైనదన్నారు.రెవెన్యూ రికార్డులతో వక్ఫ్ రికార్డులను సరిపోల్చుకొని రికార్డులను డిజిటలైస్ చేయించాల్సిందిగా జిల్లా మైనార్టీ సంక్షేమాధికారులను ఆదేశించారు.

పల్లెల్లో ప్రగతికి.. ప్రాధాన్యతా భవనాలు

సంక్షేమ పాలనతో మారుతున్న గ్రామీణ ముఖచిత్రం - సచివాలయాలు, ఆర్.బి.కే. విలేజ్ క్లినిక్‌లతో గ్రామాల కొత్త స్వరూపం

అన్నమయ్య జిల్లాలో 246 సచివాలయాలు 199 ఆర్‌బికెలు, 113 హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి

కడప, అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :

గతంలో గ్రామంలో ప్రభుత్వ భవనాలు అంటే ఒక పాఠశాల ఒక పంచాయతీ కార్యాలయం మాత్రమే ఉండేవి. అవి కూడా శిథిల రూపుతో దర్శనమిచ్చేవి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వెంటనే గ్రామ స్వరాజ్య సాధన దిశగా పూర్తిస్థాయిలో రాష్ట్రంలో సంస్కరణలు చేపట్టారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వ సొంత భవనాలు నిర్మిస్తున్నారు. వందల కోట్ల రూపాయల వెచ్చించి అవసరమైన ప్రతి చోట సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు నిర్మిస్తూ పారదర్శకంగా సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నారు. గ్రామ స్వరాజ్య పాలనలో దేశమంతా రాష్ట్రం వైపు చూసేలా మన ముఖ్యమంత్రి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రజా రంజక పాలన అందిస్తున్నారు. 96 శాతం మేర ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారు. పరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు మూడింటిని సమన్వయం చేసుకుంటూ వివిధ రకాల సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తోంది. గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా విప్లవాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి దేశ వ్యాప్తంగా ప్రసంశలు పొందడం జరిగింది. రైతులకు మేలు చేసేలా వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేయడానికి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉంటూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. పేదలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, పశు పోషకుల కోసం బల్క్ మిల్క్ సెంటర్లతో పాటు రైతుల కోసం బహుళ ప్రయోజన గోదాములు, విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తూ ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించేలా ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ముందుకు వెళుతోంది. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్లు, బిఎంసీయులు, ఏఎంసీయులు, డిజిటల్ లైబ్రరీల మంజూరుతో గ్రామాలు కొత్త స్వరూపం సంతరించుకుంటున్నాయి. అన్నమయ్య జిల్లాలో 414 గ్రామ సచివాలయాలు మంజూరు కాగా 409 నిర్మాణాలు మొదలు పెట్టి 246 భవనాలు పూర్తి చేయడం జరిగింది. అలాగే 396 రైతు భరోసా కేంద్రాలలో 392 నిర్మాణాలు చేపట్టగా 199 పూర్తయినవి. 312 వైయస్సార్ హెల్త్ క్లినిక్ లలో 300 నిర్మాణాలు చేపట్టి 113 పూర్తి చేశారు. ఆయా కేటగిరీలలో మిగిలినవన్ని వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, పాడిపరిశ్రమాభివృద్ధికి 45 బీఎంసీయులు, 175 ఏఎంసీయులు నిర్మాణాలు, 91 వైయస్సార్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలకు సంబంధించి వివిధ దశలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయడమే ప్రాధాన్యతా భవనాల ఏర్పాటు లక్ష్యం

గ్రామ స్వరాజ్యం సాధించడంతోపాటు ప్రభుత్వ సేవలన్నీ అన్ని వర్గాల ప్రజలకు చేరువు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వాలంటీర్ల వ్యవస్థతో ఎన్నో సేవలు విజయవంతంగా ప్రజల ముంగిటకు చేరాయి. సచివాలయ సేవలతో పాటు రైతులకు, ప్రజల ఆరోగ్య రక్షణకు, విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. అంతే కాకుండా అందించే సేవలు కూడా ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలనే సంకల్పంతో సచివాలయాలు, ఆర్.బి.కెలు, హెల్త్ క్లినికులు, బీఎంసీయూలు, డిజిటల్ లైబ్రరీలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తిచేసేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

(మిగతా IIవ పేజీలో)

భూములు రీ సర్వే చురుగ్గా చేయాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది

రాయచోటి.అక్టోబర్ 27 ప్రభాతవార్త

నిర్దేశించుకున్న లక్ష్యంలోగా సర్వేను పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్‌లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హకు 2 మరియు భూ రక్ష పథకం జగనన్న స్వచ్ఛ సంకల్పం ఉపాధి హామీ ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్‌కుమార్, డిపిఓ నాగరాజు, ద్వామాపిడి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం జగనన్న స్వచ్ఛ సంకల్పంమహాత్మ గాంధి ఎన్ఆర్ఈజీఎస్ లేబర్ మొబిలైజేషన్ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ , బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్, ఏఎంసీయు వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ భవనాల పురోగతి పై సుదీర్ఘంగా సమీక్షించి అనంతరం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న రక్ష పథకం సంబందించి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే ఉపాధి పనులను క్షేత్ర స్థాయిలో అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ప్రతి రోజు లేబర్ రిపోర్ట్ అనుకున్న లక్ష్యానికి చేరువ కావాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగం పెంచాలని, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో శానిటేషన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని డిపిఓలను సూచించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హకు 2 మరియు భూ రక్ష పథకం సంబందించి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్‌వచ్చే వారం కల్లా పురోగతి కల్పించాలని సర్వే ఏడిలను ఆదేశించారు. 166 గ్రామాలలో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి అయిందని 56 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందన్నారు. 37 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రోగ్రస్‌లో కలదన్నారు. 10 గ్రామాలలో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తయిందన్నారు. త్వరగా ఈ ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యలు పెంచాలని ద్వామా పిడి ని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణాలు స్టేజ్ అప్డేషన్ కనిపించాలన్నారు. భవన నిర్మాణాలకు సంబందించి ఇచ్చిన లక్ష్యంను అధికమించాలన్నారు.

పన్నుల ప్రభుత్వంతో ప్రజలు విల విల..

- బాదుడే బాదుడు కార్యక్రమంలో పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి

కడప ఏడురోడ్లు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీల మోత చెత్త పన్ను, అడ్వైర్‌టైజర్ పన్నులకు పేద ప్రజలు విల విల లాడుతున్నారని టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, అమీర్ బాబు, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, జిలానిబాషా ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ ఆధ్వర్యంలో 31వ డివిజన్‌లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని గుర్రాలగడ్డలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమపై ప్రభుత్వం వేస్తున్న రక రకాల పన్నుల భారాన్ని మోయలేమని టీడీపీ నాయకులతో చెప్పుకున్నారు. ఇడ్లీ, వడ అని చిన్న వ్యాపార బోర్డులు పెట్టుకున్న వాటికి పన్నులు కట్టాలని బెదిరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను అధిక పన్నుల భారం మోపి పీడించడం అన్యాయమన్నారు. వీటిని రద్దు చేసే వరకు ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆగ్రమం వ్యక్తం చేశారు. 2024 వరకకు ఓపిక పట్టాలని తరువాత వచ్చేది టీడీపీ ప్రభుత్వమే అని చంద్రబాబు సీఎం అవుతారని అప్పుడు బాదుడే బాదుడు చట్టాలన్నింటినీ రద్దు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేకంగా కోర్టు మోనిటరింగ్ సెల్ ఏర్పాటు

- బాధితులకు న్యాయం జరిగేలా, నేరస్థులకు శిక్ష పడేలా కృషి

- కోర్టు మోనిటరింగ్ సెల్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్త:

సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి బాధితులకు న్యాయం జరిగేలా, నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు మోనిటరింగ్ సెల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని సెషన్స్, జేఎఫ్‌సీఎం కోర్టులలో విచారణలో ఉన్న కేసుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కోర్టు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి బెంచ్‌కు ఇద్దరు ఏఎస్ఐలు లేదా హెడ్ కానిస్టేబుళ్లు సెషన్స్ కేసులను పర్యవేక్షిస్తారన్నారు. అలాగే జేఎఫ్‌సీఎం ఆఫీసర్‌గా ఉంటారని, వీరు ఆయా కోర్టు పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్ల ప్రాసెస్ కానిస్టేబుళ్లు సమన్లను సర్వ్ చేయడం, సాక్షులను కోర్టుకు సకాలంలో హాజరు పరిచేలలా విధులు నిర్వర్తిస్తారన్నారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశించారు. లోక్ అదాలత్, ప్లీ బార్ రైనింగ్ కేసులను గుర్తించి కోర్టు ఎదుట హాజరుపరిచి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రమణయ్య, కోర్టు మోనిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ మధుసూన్‌రావు, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జ్, సోమశేఖర్ నాయక్, వీరేష్, ఐటీ కోర్ టీం సిబ్బంది శ్రీనివాస్ యాదవ్, విజయ్ ప్రతాప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేటలో జగనన్న లేఅవుట్ పక్కనే రూ.కోటి విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

జగనన్న ఊటుకూరు లేఅవుట్ వెళ్లేదారిలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం. పక్కనే ఊటుకూరు పంచాయతి వర్మికంపోస్టుయార్డు

రాజంపేట అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త

రాజంపేటలో భూ అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు. రోజుకో చోట కోట్ల రూపాయల విలువైన ప్రభు త్వ భూములు కబ్జా జరుగుతున్న సం ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ప్రధాన రహదారిల్లో కూడ కబ్జాలు చేసేందుకు వెనుకాడడం లేదు. వందలాది మంది లబ్దిదారు లకు కేటాయించిన జగనన్న లేఅవుట్ పక్కనే కోటి రూపాయల విలువైన ఎకరా పైబడి విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమి కబ్జా జరిగిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

రాజంపేట మండలం ఊటుకూరు జగనన్న లేఅవుట్‌ను సున్నపురాళ్లపల్లెకు సమీపంలో ఏర్పాటు చేశారు. ఇక్కడ లేఅవుట్ 14 గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉంది. రహదారికి పక్కనే ఊటుకూరు గ్రామ పంచాయతి కేంద్ర ప్రభుత్వ నిధులతో కంపోస్టుయార్డును నిర్మించారు. కంపోస్టుయార్డు పక్కనుంచే జగనన్న లేఅవుట్ ప్రారంభమవుతోంది. దీంతో చుట్టుపక్కల భూముల విలువ పెరిగింది. దీంతో అక్కడ ఉన్న ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. గాలివారిపల్లెకు చెందిన ఓ యువనేత కబ్జాకు తెరలేపినట్లు తెలుస్తోంది. వర్మికంపోస్టుయార్డు కాంపౌండ్ పక్కనే స్థలాన్ని చదును చేశారు. వెంటనే పనులు చేపట్టేందుకు ఇసుక, కంకర తరలించారు. ఈ విషయం జగనన్న లేఅవుట్‌లోని లబ్దిదారుల ద్వారా తెలిసింది. సర్వేనంబరు ఊటుకూరు గ్రామ పొలం సర్వేనంబరు 6 లేదా 8లో కబ్జా జరిగినట్లు తెలుస్తోంది. కాగా ఈ స్థలాన్ని 3 నెలల క్రితం రెవెన్యూ అధికారులు బిసి భవన్ నిర్మాణానికి ప్రతిపాదించారు. అయితే ఈ స్థలం అనువైనది కాదని వైకాపాకు చెందిన బిసి నేతలు విముకత వ్యక్తం చేశారు. ఇంతలోపే స్థలంపై అక్రమార్కుల కన్ను పడింది. వెంటనే ఆక్రమించేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూమిలోనే సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరి పెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈ స్థలం కబ్జా విషయమై 'వార్త' రాజంపేట తహశిల్దారు ఎం.సుబ్రమణ్యంరెడ్డిని వివరణ కోరడం జరిగింది. ఊటుకూరు గ్రామ పొలంలో ఎక్కడా తాము సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమ పెట్టేందుకు ప్రభుత్వభూమి కేటాయించలేదని స్పష్టం చేశారు. తమ దృష్టికి వస్తే స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు.

మరణంలోను వీడని భార్యాభర్తల బంధం....

-గంట వ్యవధిలోనే వృద్ధ దంపతులు మృతి

సంబేపల్లె.అక్టోబర్ 27 ప్రభాతవార్త

వివాహ సమయంలో వేదమంత్రాలు సాక్షిగా అన్ని వేళలా తోడు నీడగా ఒకరికి ఒకరు ఉంటామని ప్రతిజ్ఞ చేయడం ఆనవాయితీ ఆ వృద్ధ దంపతులు అక్షర సత్యం చేశారు. మరణంలోను వారి బందం విడదీయలేదు. గంట వ్యవధిలో భార్యాభర్త ఇరువురు వృద్ధ దంపతులు మరణించిన సంఘటన సంబేపల్లె మండలంలో చోటు చేసుకుంది. రాయచోటి అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం సంబేపల్లె గ్రామం బొగ్గులవారిపల్లెకు చెందిన ఉల్లిత్తుల వెంగయ్య (75), లక్ష్మమ్మ (70)లది అన్యోన్య దాంపత్యం, కష్ట సుఖాలలో ఒకరి కొకరు తోడుగా నిలిచారు. వెంగయ్యకు ఆయాసం అధికంగా ఉండడంతో గరువారం సంబేపల్లె నుంచి 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కడప రిమ్స్‌కు వెళ్లారు. అక్కడ వైద్ యం పొందుతూ మద్యాహ్నం 12:30 గంటలకు మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని అదే ఆసుపత్రిలో మూడు రోజులుగా తీవ్ర జ్వరానికి వైద్యం పొందుతున్న వెంగయ్య భార్య లక్ష్మమ్మకు కొద్ద సేపటి తర్వాత విషయం తెలిపారు. అయితే మద్యాహ్నం 1:20 లకు ఆమె ప్రాణాలు వది లారు. గంట వ్యవధిలోనే బార్యా భర్తలిద్దరు మృతి చెంద డంపై గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భా ర్య భర్త మృతి చెందడంతో ఆ ఇంటిలో కన్నీటి పర్యం తమ య్యారు. ఇలాంటి సంఘటనలు అరుదుగా జరుగుతుంటా యి. ప్రతి మాట అయ్యో పాపం వృద్ధ దంపతులు ఇద్దరు ఒకేసారి మరణించారంటూ బాధలు వ్యక్తం చేశారు.

సంతాపం.....

వృద్ధ దంపతులు వెంగయ్య, లక్ష్మమ్మలు మృతి చెందడంపై మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వివి ప్రతా

ఆక్రమణలో చెరువులు, కుంటలు

- యథేచ్ఛగా పంటలు పండించుకుంటున్న ఆక్రమణదారులు

- వర్షపు నీరు చెరువుల్లోకి వచ్చే కాలువలు మూత పడడంతో అడుగంటుతున్న భూగర్భ జలాలు

- వెయ్యి ఎకరాలకు పైగా ఆక్రమణలు - అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు - మొక్కుబడి చర్యలతో మమ..

ఓబులవారిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో రోజు రోజుకు చెరువులు, కుంటలు ఆక్రమణలతో పాటు భూ గర్భజలాలు సామర్థ్యం తగ్గిపోతోంది. ఇదే తంతుగా భూ బకాసురులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. రాజకీయ అండ ఆర్థిక బలం, అంగ బలం ఉన్న వారు దర్జాగా చెరువులను ఆక్రమిస్తున్నారు. 1996 నుంచి తరచూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో కబ్జాల పర్వం నిరాటంకంగా సాగిపోతోంది. కొన్ని చోట్ల చెరువులకు నీరు చేరవేసే కాల్వలను సైతం ఆక్రమించి చెరువులను నిండకుండా చేశారు. ఆయకట్టు రైతులే అనాక్యత, అవగాహన లోపాలు, పాలకుల ఉదాసీనత వైఖరి, అధికారుల నిర్లక్ష్యం వెరసి రోజు రోజుకు చెరువులు పూర్తి విస్తీర్ణం కుంచించుకుపోతోంది. రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయ లోపం ఆక్రమణదారులకు వరంగా మారింది. రెవెన్యూ శాఖకు ఉన్న దీర్ఘకాలిక భూ సమస్యలు దీర్ఘకాలిక రోగాలుగా మారాయి. ప్రభుత్వాలు కొత్త కొత్త పథకాలు ప్రవేశపెట్టినప్పుడు అధికారులు వాటిపై బిజీ అయిపోతారు. ఇలాంటి సమస్యలను పట్టించుకోకపోవడంతో భూ బకాసురులు చెరువులను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గం నదీ పరివాహక ప్రాంతం కాదు. చెరువులు, బోరుబావుల ద్వారానే నీటిని వెలికి తీసి సేద్యం చేస్తూ ఉంటారు. ఇలాంటి చెరువులు ప్రతి మండలాల్లోనూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి ఏటా ఆక్రమణలకు గురై చెరువుల రూపు రేఖలు మారిపోతున్నాయి. దీంతో భూగర్భ జలాల నిల్వలు అడుగంటిపోతున్నాయి. 2 పంటలకు నీరందితే అతిపెద్ద చెరువులు సైతం ఒక పంటకు నీరందించడమే గగనతరమైపోతోంది. 2020 లో నివార్ తుఫాన్, 2021 జవాన్ తుఫాన్‌తో భారీ వర్షాలు కురిశాయి. అయితే కొన్ని చెరువులకు నీరు చేరడం కష్టంగా ఉంది. కాలువలు, ఏ స్థాయిలో ఆక్రమణ పూ డికలతో అడ్డుగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. నియోజకవర్గంలో 41 నీటిపారుదల శాఖలోని వన రుల నుంచి 14.908 ఎకరాల ఆయకట్టుకు నీరందాలి. అనధికారిక సాగు విస్తీర్ణం అంతకు రెట్టింపు ఉండాలి. అయితే 2వేల ఎకరాల లోపు వరి సాగు అయినట్లు సమాచారం. కొన్ని చోట్ల ఈ ఏడాది వరి సాగు లేదనే చెప్పవచ్చు. వరి సాగు చేయాల్సిన చెరువు ఆయ కట్టు భూములు సంబంధించి బొప్పాయి, అరటి వంటి పంటలకు నెలవైనాయి. నియోజకవర్గంలోనే అత్యధికంగా 1097 ఎకరాల సాగు విస్తీర్ణం పెద్దఓరంపాడు, తూర్పు, ఉత్తరం, దక్షిణం వైపులలో వంద ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైంది. నీటి నిల్వ సామర్థ్యం తగ్గి సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోయింది. ఓబులవారిపల్లె మండలంలోని జిల్లెల్ల మడక, చెరువు, కొర్లకుంట చెరువు, సంజీవపురం, గాదెల, ఎర్రచెరువు, బోటుమీదపల్లె, రాజమ్మ చెరువు, బొమ్మవరం చెరువుల కింద 3329 ఎకరాల చెరువు ఆయకట్టు ఉండేది. చెరువులు ఆక్రమించుకోవడంతో చెరువుల విస్తీర్నం క్రమేనా తగ్గిపోయింది. నిర్దేశించిన నీరు నిల్వ లేక వేలాది ఎకరాలు బీడువా రుతున్నాయి. రాజమ్మ చెరువు రూపురేఖలే మారిపోయాయి. 80 శాతం పైగా ఆక్రమణలకు గురైంది. కొర్లకుంట చెరువు కింద ము క్కవారిపల్లె రైతులకు ఆయకట్టు ఉంది. చెరువు దక్షిణ దిశలో ఆక్రమ ణకు గురైంది. ఏకంగా బోర్లు కూడా వేశారు. దాదాపు నియోజక వర్గంలోని ఎక్కువ భాగం చెరువులు భూ బకాసురుల గుప్పిట్లో ఉన్నాయి. అత్యధికంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో 4102.76 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ తరువాత చిట్వేలి మండలంలో 3678 ఎకరాల చెరువు ఆయకట్టుగా సాగునివ్వాలి. కానీ చెరువులో నీరు తొందరగా ఇంకిపోయి పండ్ల తోటల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. వీటన్నిం

ఎస్జీఎఫ్ విద్యార్థుల ఎంపికలు

ములకల చెరువు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

ములకల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తంబళ్ల పల్లె నియోజకవర్గ స్థాయి సంబంధించిన మొదటి దశ ఎస్జీఎఫ్ ఎంపికలు జడ్పీ హైస్కూలు ఆవరణలో ఖోఖో, యోగా, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడింటన్, అండర్-14 బాలురు, బాలికలు, అండర్-17 బాలురు, బాలికల విభాగాలలో పోటీలు నిర్వహించి ఎంపికలు జరిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు పి.కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి వెంకటరమణ, ఎంపీపీ సాయిలీల, ఉమా మహేష్, సర్పంచ్ రహమత్‌బీ, ఎంపీటీసీ ఆయిషా, చాంద్‌బాషా, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, నియోజక వర్గం లోని ఎస్జీఎఫ్ ఇన్‌ఛార్జి తాజ్ బాషా, పాఠశాల పీడీ విజయ్‌కుమార్, సరోజమ్మ అన్ని పాఠశాలల పీడీఎస్, పీఈటీలు పాల్గొన్నారు.

కారు - ఎద్దుల బండి ఢీ : ఎద్దు మృతి

దువ్వూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామం వద్ద కడప - కర్నూలు జాతీయ రహదారిపై గురువారం కారు - ఎద్దుల బండి ఢీకొనగా ఎద్దు మృతి చెందింది. చింతకుంటకు చెందిన వీరేంద్రా అనే వ్యక్తి ఎద్దుల బండితో పొలంకు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. దీంతో బండి, ఎద్దులు చెల్లాచెదురయ్యాయి. ఒక ఎద్దుకు కారు బలంగా ఢీకొనడంతో అక్కడి కక్కడే ఎద్దు మృతి చెందింది. దువ్వూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా సామగ్రి వితరణ

కడప ఏడురోడ్లు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

మంగంపేట గ్రామం ఆర్ఆర్ సెంటర్-1లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం గుంతకల్లు రైల్వే డివిజన్ సలహాదారులు భరత్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు ముఖంలో చిరునవ్వులు నింపేందుకు వారి కష్టాలను తెలుసుకొని వారికి విద్యా సామగ్రిని అందించడం ఎంతో అభినందనీయమని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా జగనన్న ప్రభుత్వ పాఠశాలలు ఉండడం అందులో మెరుగైన విద్య అందించడం జరుగుతోం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌పై కొందరు ఆకివీడు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఎంప్లాయిస్ ఎస్ఎస్‌డీ వింగ్ నాయకులు డా.పెంచలయ్య అన్నారు. ఎన్నో తరాలుగా దళితులను అణచి కొందరు రాజకీయ లబ్ధి పొందిన నాయకుల జీవితాల గురించి విక్టర్ ప్రసాద్ తెలపడంతో కొందరు ఆయనపై దళితులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

షిరిడి సాయిబాబా మందిరంలో విభూది పూజలు

వీరబల్లి, అక్టోబర్ 27ప్రభాతవార్త:

కార్తీక మాసంలో మొదటి గురువారం స్థానిక షిరిడిసాయి మందిరంలో బాబా, శివలింగాలకు విభూదితో పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని నైవేద్యం సమర్పిం చారు. భజన కార్యక్రమాలతో విగ్రహాలను గుడి చుట్టు ప్రదక్షిణలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు హోసూరు వాస్తవ్యులు కృష్ణప్ప, సరస్వ తమ్మ దంపతులు అన్న దానం చేశారు. కార్యక్రమంలో గుడి నిర్వాహకులు రామ కృష్ణమరాజు, మల్లేష్, వేద పండితులు పాల్గొన్నారు.

ఓటును నమోదు చేసుకోండి : వైసిపి కన్వినర్

రామాపురం.అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని పట్టభద్రులందరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వైఎస్ఆర్‌సిపి కన్వినర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సూచనలు మేరకు మండలంలో అర్హులందరు పట్టభద్రుల ఓటు నమోదు చేయించాలని సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు వైఎస్సార్‌సిపి కార్యకర్తలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఆంజనేయులు, సుబ్బయ్య, మునీర్ బాష, శివయ్య, అయూబ్, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, వైసిపి నాయకులు రేపం నారాయణ, రఘు, రాజారెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

బందోబస్తు మధ్య స్కూల్ కమిటి ఎన్నికలు

-గరుగుపల్లెలో అధికార వైసిపి వర్గీయులు విజయం

రాయచోటి రూరల్.అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాయచోటి మండలం పెమ్మాడపల్లె గ్రామ పంచాయతీలోని గరుగుపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటి ఎన్నికలు గతంలో రెండు సార్లు వాయిదా పడ్డాయి. అయితే గురువారం మరోసారి పోలీస్ బందోబస్తు మధ్య స్కూల్ కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో అధికార వైసిపి వర్గీయులు, రాయచోటి మండల అధ్యక్షులు ఎంపిపి పల్లపు రాజమ్మ, వైసిపి బిసి నాయకులు పల్లపు రమేష్ ఆధ్వర్యంలో విజయం సాధించారు. పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ ఎన్నికల అబ్జర్వర్లు కొండూరు శ్రీనివాస రాజు, రెడ్డెప్పరెడ్డిలు ఎన్నికల పద్ధతి ప్రకారం నిర్వహించారు. రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎస్ఐలు నరసింహారెడ్డి, మహమ్మద్‌రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్కూల్ కమిటి ఎన్నికలలో 24 - 6 ఓట్ల తేడాతో కమిటి చైర్మన్‌గా పల్లపు శాంతమ్మ, వైస్‌చైర్మన్‌గా పల్లపు ఈశ్వరయ్యలు ఎన్నుకోబడ్డారు. చివరగా ఎన్నుకోబడిన స్కూల్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులను సన్మానించారు.

విద్యుత్ వైర్లను సరి చేయడం పట్ల హర్షం

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 27ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం కాలవకట్ట దగ్గర నుండి అనేక ప్రాంతాలకు వ్యవ సాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి పెద్ద లైన్ వైర్లు కిందికి వేలాడుతూ మనుషులకు కూడా తగిలే విధంగా ప్రమాద కరమైన పరిస్థితిలో ఉన్నాయని వీటిని సరి చేయమని జిల్లా విద్యుత్ ఉన్నతాధి కారి సూపరింటెండెంట్‌కి చెప్పి వెంటనే ఒక్కరోజులోనే వైర్లను సరి చేయడం చాలా సంతోషించదగ్గ విషయమని కడప జిల్లా బిజెపి రైతు విభాగం అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రమాదం అంచున ఉన్నటువంటి వైర్లను వెంటనే సరి చేయడం వలన జరగబోవు చాలా ప్రమాదాలు తప్పాయని అందుకు కొర్రపాటిపల్లె రైతుల తరపున విద్యుత్ సిబ్బందికి, ఏఈ, ఏడి, డిఈఈలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

రాయచోటి టౌన్.అక్టోబర్ 27 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఈ నెల 30వ తేదీన జరగ బోయే ఏ.పి.జి.ఈ.ఏ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశానికి అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు హాజరు కావాలని ఏ.పి.జి.ఈ.ఏ జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులు రెడ్డి కోరారు. సమావేశం జయప్రదం చేయడానికి వివిధ శాఖల ఉన్నతాధికారులనను కూడా ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

29న మెగా ఉచిత వైద్య శిబిరం

రాయచోటి.అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం కొత్తపల్లెలో ఈ నెల 29న మెగా ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కడప పట్టణంలోని హిమాలయ మల్టి స్పెషాలిటి హాస్పిటల్, లివిన్ డయాగ్నోస్టిక్ హాస్పిటల్‌కి చెందిన డాక్టర్‌లు సాధారణ జబ్బులకు ఉచితంగా వివిధ రకాల పరీక్షలు చేసి మం దులు పంపిణీ చేస్తారన్నారు. రాయచోటి నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ ఖాన్ కోరారు.

అనూష మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 27ప్రభాతవార్త:

బి.కోడూరు మండలం మరాఠిపల్లె గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థిని అనూష మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారడంతో గురువారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (సిపిఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి గ్రామానికి వెళ్లి అనూష కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి న్యాయ ం జరిగేంత వరకు పోరాడుతామని, దోషులకు కఠిన శిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటగా అనూష కేసు మిస్సింగ్ అనుకున్నప్పటికీ తన కళాశాలలో చదువుతున్న మహేష్ అనే యువకుడు అమ్మాయితో చనువుగా ఉంటూ వేధింపులకు గురి చేసే వాడని అనూష అమ్మ, అక్క, తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. పోలీసులు చెప్పిన ప్రకారం ఎలాంటి గాయాలు లేవని నదిలో దూకి చనిపోయి నట్లు చెబుతున్నప్పటికీ అమ్మాయి ఒంటిపై యాసిడ్ పోసి చంపినట్లు మృతురాలి బంధువులు చెప్పారని, ఈ కేసు విషయంలో అనుమానాలు ఉన్నాయన్నారు. పరామర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బసిరున్నీసా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి జకరయ్య, మహిళా సంఘం ఏరియా కార్యదర్శి విజయమ్మ, ఇన్‌సబ్ జిల్లా నాయకులు మైనుద్దీన్, ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు, పెంచలయ్య, బాబు, నాగేష్, సిపిఐ మండల కార్యదర్శి ఎర్రంపల్లి ప్రసాద్‌రావు, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్, నాయకులు లక్ష్మణ్, రవి, బన్నీ, మహిళా సంఘం నాయకురాలు నవనీతమ్మ, కైరునిసా పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని వద్దిరాల సచివాలయం పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వద్దిరాల జడ్పీటీసీ మహాలక్ష్మి, వద్దిరాల జయశ్రీ, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు ఫోలిడ్ యాసిడ్ మాత్రలు మింగాలి

వేంపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త

పిల్లల్లో రక్తహీనత నివారణ కోసం ఫోలిక్‌యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా మింగాలని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లె మండల కేంద్రంలోని సచివాలయం8 పరిధిలో ఉన్న ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో 5-10 ఏళ్ల వయసు ఉన్న పిల్లలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది మిగించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం భారతి, ఆశ కార్యకర్త మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లీకేజీలను తక్షణం మరమ్మతులు చేయించాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నీటి లీకేజీలకు సంబంధించి సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన మరమ్మతులు చేయించాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ వర ప్రసాద్, వైస్‌ఛైర్మన్ హఫీజుల్లా, కమీషనరు నరసింహారెడ్డితో కలిసి ఆయన క్రిస్టియన్‌లైన్, ముద్దనూరు రోడ్డు, కచేరి వీధులలో పర్యటించి నీటి సరఫరా పైపులైను లీకేజీని గమనించి వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీ ధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లు కట్టాలంటే వసతులు కరువు

బద్వేలు రూరల్, అక్టోబరు 27 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇళ్లు జగనన్న కాలనీల నిర్మాణం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని చెబుతున్నారే తప్ప ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఇల్లు కట్టాలంటే కనీస వసతులు అధికారులు కల్పిస్తే త్వరితగతిన ఇల్లు పూర్తి చేసేం దుకు వీలుగా ఉంటుందని లబ్ధిదారులు తెలిపారు. గ్రామాలలో కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం అడపా దడపా అయినప్పటికీ ఎక్కువ శాతం ఖాళీ స్థలాలే దర్శన మిస్తున్నాయి. ఇల్లు కట్టుటకు నీరు, కరెంటు అవసర మని కాలనీ వాసులు అంటున్నారు. అయితే ఊరికి ఆమడదూరంలో ఉండడంతో తెల్లవారుజాము నుండే వెళ్ళి కొందరు మాత్రం నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, ఎక్కువ శాతం మిన్నకున్నారు. అధికారులు జగనన్న కాలనీలపై దృష్టి సారించి ఇళ్లు కట్టుటకు వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

సప్పాలమ్మకు బోనాలు

చిన్నమండెం.అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బలిజపల్లెలో గురువారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో సఫలమ్మ దేవర వైభవంగా సాగింది. భక్తులు పూజారులు అంతా పురుషులే కావడం ఈ దేవర ప్రత్యేకత గ్రామంలో ఏటా దీపావళి పండుగ పోయిన గురువారం దేవర చేయడం ఆనవాయితీ అందులో భాగంగా గ్రామంలో ఇంటింటా అమ్మవారి నైవేద్యానికి అవసరమయ్యే బియ్యం, బేడలు పూజారులు సేకరించారు. సామూహికంగా గ్రామస్థులంతా నాటు కోడి పుంజులను తీసుకుని భక్తి శ్రద్ధలతో ఆలయం చుట్టు ప్రదర్శనలు చేశారు. కోళ్ల అమ్మవారికి బలి ఇచ్చారు. అనంతరం అమ్మవారి బండారును ఇంటింటికి చేర్చారు.

నేడు చిట్వేలిలో రక్తదాన శిబిరం

చిట్వేలి, అక్టోబరు 27 ప్రభాతవార్త

చిట్వేలి గ్రామ పరిధిలోని ఫిట్నెస్ జిమ్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా జిమ్ సెంటర్ వద్ద రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నాగేశ్వరరావు, బ్యాంకు ఎపిజిబి మేనేజర్ మల్లికార్జున తెలిపారు. ఔత్సాహికులు, సేవా సంస్థలు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని వారు కోరారు. సిహెచ్ఎస్ బాధ్యులు గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ రక్తాన్ని దాతల రూపేనా తప్ప మరే విధంగా పొందలేమని కృత్రిమంగా తయారు చేసేది కాదని పేర్కొంటూ ఆపద సమయంలో పరోక్షంగా మరొకరి ప్రాణాన్ని నిలపడంలో రక్తదాత పాత్ర అమోఘమని 18 సంవత్సరాల వయస్సు, 55 కిలోల బరువుతో కూడిన ఆరోగ్యవంతులు ఎవరైనా దాతలుగా నిలవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఆప్కాబ్‌ను అభివృద్ధిలోకి తీసుకువద్దాం

ఎమ్మెల్యే కొరముట్ల, ఛైర్మన్ ఝాన్సీ

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 27 ప్రభాతవార్త

ఆప్కాబ్‌ను అభివృద్ధిలోకి తీసుకువద్దామని రైల్వేకోడూరు శాసనభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీలు అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో ఆప్కాబ్‌ను అభివృద్ధి చేద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో పని చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికే రైతులకు రబీ, కరీఫ్ లో పలురకాల పంటలకు రుణాలను ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. దేశ చరిత్రలో వ్యవసాయానికి ఇంతటి రుణాలిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, దేశ చరిత్రకు నాంది పలికే విధంగా రైతులకు రుణాలు ఇవ్వడంలో జగన్‌మోహన్‌రెడ్డికి సాటిరారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, తోట శివసాయి, శివయ్య, రమేష్, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు హరికిష్టారెడ్డి, గోపి, సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఎన్ఆర్టీఎస్ సేవలు ప్రశంసనీయం..

కడప కార్పొరేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్టీఎస్) ద్వారా ప్రవాసాంధ్రులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిలు, వైసీపీ నాయకులు అహ్మద్ బాషాలు అన్నారు. గురువారం కడప నగరంలోని నూర్ ఏ జహాన్ ఫంక్షన్ హాలు నందు ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్‌ల ఆధ్వర్యంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులకు సక్రమ వలసలు ప్రయోజనాలు, అక్రమ వలసల వలన కలిగే ఇబ్బందుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రవాసాంధ్రులకు మేలు జరుగుతుందన్నారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్ఆర్టీఎస్ పాటుపడుతుందని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ వెంకట్, డైరెక్టర్ ఇలియాస్, వైసీపీ నాయకులు అహ్మద్ బాషా, సుభాన్ బాషా, డాక్టర్ సొహైల్ అహ్మద్, సుదర్శన్‌రెడ్డి, ఆర్‌వీ రమణ, కిరణ్, వినోద్, రామలక్ష్మణరెడ్డి, సూర్యనారాయణ, బాలస్వామిరెడ్డి, డిష్ జిలానీ, షఫీ, అజంతుల్లా, జఫరుల్లా, చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, టీపీ వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియలు, కృష్ణవేణి, రామమోహన్‌రెడ్డి, కమాల్ బాషా, రెడ్డి ప్రసాద్, మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, బంగారు నాగయ్య, కల్లూరు నాగేంద్రరెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, ఉస్మాన్, అలీ, ఖదీర్, సంపత్, మనోజ్‌కుమార్, అర్జున్, చైతన్య, రహీం, తులసమ్మ, సుశీలమ్మ, ఎన్ఆర్ఐలు గయాజ్, జీఎస్ బాబురాయుడు, రఫీక్, అన్సర్, బాబు, ఫారూఖ్, కరీం, ఆయూబ్, జపరుల్ల, నిశాంత్, సుబ్బలక్ష్మి, నారాయణ, శంకర్‌రెడ్డి, చక్రి, శివారెడ్డి, శివ, భరత్ పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రగతికి.. ప్రాధాన్యతా భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి :

ఉమ్మడి జిల్లాలోని గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం అండదండలతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. శాశ్వత భవనాల నిర్మాణాలు, మంచినీటి పథకాలకు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే చాలా పనులు పూర్తి చేశాం. మిగిలిన పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం.

ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి :

సచివాలతో మేలు :

ప్రభుత్వం చేపట్టిన సచివాలయ భవన నిర్మాణాలతో గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుంది. రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాల్సి వస్తే మండల కార్యాలయాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఊర్లోనే అన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

షేక్ మహమ్మద్ షరీఫ్, రావరం సర్పంచ్, సుండుపల్లె మండలం :

అన్ని అందుబాటులో :

రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి భవనాలు నిర్మించారు. విత్తనాలు, ఎరువులు పురుగుమందులు అన్ని రైతు భరోసా కేంద్రాల్లోనే దొరుకుతున్నాయి. ఏ ఏ పంటలు వేసుకోవాలో అధికారులు సలహాలు ఇస్తున్నారు. ఇది మాకు చాలా మేలు చేస్తుంది.

శియ్య నాయుడు రైతు, దిగువ అబ్బవరం :

ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలి

ముద్దనూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

హైవేలో వాహనాలు నడిపే వాహన డ్రైవర్లు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని ముద్దనూరు సి.ఐ. మోహన్ రెడ్డి తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ఖచ్చితంగా ధరించాలని ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ఎక్కించుకోవదని వాహనాలను అతివేగంగా నడపకూడదని తెలిపారు. నిబంధనలు పాటించకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

అడా ఛైర్మెన్‌కు ఘన సత్కారం

బద్వేలు అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ సిఎస్ఐ చర్చి కాంప్లెక్స్‌లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ధనిష్ ఐస్‌క్రీమ్ అండ్ జ్యూస్ సెంటర్‌ను అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్‌కు షాపు నిర్వాహకులు సందాని, వారి స్నేహితులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ బద్వేలు ప్రాంత ప్రజలకు మారుతున్న కాలానికి అనుగుణంగా నగరాన్ని తలపించేలా పట్టణంలో నూతన ఐస్‌క్రీమ్ అండ్ జ్యూస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన ఐస్‌క్రీమ్ అండ్ జ్యూస్ సెంటర్ దిన దినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి, సరిటాల మౌలాలి, శ్రీకృష్ణ దేవరాయ నగర్ వార్డు అడ్మిన్ కౌసర్ జహా, సచివాలయం ఎడ్యుకేషనల్ సెక్రటరి చిరంజీవి, వెల్ఫేర్ సెక్రటరి నరసారెడ్డి, వాలంటీరు రాంబాబు, పెసల శ్రీకాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తెచ్చింది తేదేపా

తేదేపా జిల్లా అధికార ప్రతినిధి నెట్లపల్లి శివరామ్

**మైదుకూరు, అక

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి: ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

ప్రజాసమస్యలపై దృష్టిపెట్టి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్‌హలులో కమిషనర్, ట్రాన్స్‌కో డిఈ, వివిధశాఖల అధికారులతో ప్రజాసమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా మున్సిపాలిటి పరిధిలో 16వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. గడప గడపకు జరిగిన కార్య క్రమంలో ప్రజలు విన్నవించిన ప్రజాసమస్యలను నవంబర్ 10లోపు నివేధిక సిద్ధం చేయాలన్నారు. ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను గడువులోపు పరిష్క రించాలన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు అర్హులైన పేదలందరికి చేరాలన్నారు. ముఖ్యంగా వార్డుల్లో ప్రజలు విన్నవించిన సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. కార్య క్రమంలో కమిషనర్ ప్రమీళ, డిఈలు రాజశేఖర్, శీరిష, ఆర్‌ఓ పల్లవి పాల్గొన్నారు.

వ్యవసాయ బోర్లకు మీటర్లు ఉపసంహరించుకోవాలి

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

రైతుల వ్యవసాయ బోరుకు మీటర్లు అమర్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ తెలిపారు. గురువారం ఆయన టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బోర్లకు మీటర్లు బిగిస్తే రైతులకు ఉరితాడి బిగించినట్లేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తే తండ్రి ఆశయాలను ముఖ్యమంత్రిని తుంగలో తొక్కి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రైతులకు అన్ని విధాల నష్ట పరిచే జీఓలను రద్దు చేయాల న్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను గురించి పట్టించుకోకుండా రైతులపైన భారంమోపడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యుత్ మీటర్లు ద్వారా నష్టపోయేది రాయలసీమ రైతులే అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, నవీన్ చౌదరి, శిశిదర్, వెంకటరమణ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందజేయ నున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలి పారు. గురువారం పట్టణంలోని 18వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్ అజాం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డులో సంక్షేమ పథ కాల బుకిలెట్‌తో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పిం చారు. నిరుపేదలు నవసించే ఈ వార్డులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని వీటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ ముస్లిం మైనార్టీలు అత్యధికంగా నివసించే ఈ వార్డులో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రెండో వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, డిఈ శీరిష, కౌన్సిలర్లు రామశెట్టి శివయ్య, ఎస్‌వి.రమణ, ఖాజా, ఎంవి.రమణ, ఆర్‌వి. శివారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

వెనుకబడ్డ విద్యార్థులకు మెరుగైన శిక్షణ

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

మదనపల్లెహోప్ మున్సిపల్‌హైస్కూల్‌లో నాలుగు రోజులుగా జరుగుతున్న తరణ్‌శిక్షణా తరగతులు గురువారం ముగిసాయి. తరణ్ శిక్షణా కార్యక్రమానికి మదనపల్లె మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తరణ్ శిక్షణ ముఖ్య ఉద్దేశం కరోనా పాండేమిక్‌కాలం అనంతరం పాఠవాలలకు వచ్చేపిల్లలు చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేకంగా తెలుగు, గణితంలో ప్రత్యేక్ష శిక్షణ ఇవ్వాలన్నారు.

గ్రామీణ పేదల ఆరోగ్య శ్రేయస్సే సిఎం ధ్యేయం : డిపిఎంఓ

కలికిరి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

గ్రామీణ పేదల ఆరోగ్య శ్రేయస్సే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని అన్నమయ్యజిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. గురువారం మర్రికుంటపల్లె పంచాయితీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి పౌరుడికి హెల్త్‌ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఐడికి ఆధార్‌నెంబర్ లింకు చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఈఐడి కార్డుతో దేశంలో ఎక్కడైనా హెల్త్ రికార్డు డేటా చెక్ చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. వైద్యసిబ్బంది వైఎస్‌ఆర్ హెల్త్ విలేజ్ క్లీనిక్‌ల వద్ద ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా నమోదు చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 67మందులు, 14రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండెకు సంబంధించిన ఈసిజీ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కావ్యగంధ, 104 వైద్యాధికారి అహ్మద్, హెల్త్ ఎడికేటర్ మహమ్మద్‌రఫి, ఎంఎల్‌హెసి పాహీదా, సిహెచ్‌ఓ ఇందిరా, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు ఖాదర్‌బీ, మంజుల, సుమలత, 104 పైలెట్ అహమ్మద్ అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మ పాల్గొన్నారు.

పాముకాటుతో రైతు అస్వస్థత

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

పాముకాటుతో ఓ రైతు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. మొలకలచెరువు మండలం మద్దినాయునిపల్లెకు చెందిన లక్ష్మీపతి(50) వ్యవసాయం చేస్తుండేవాడు. ఈనేపథ్యంలో గురువారం పొలంవద్ద పశువులకు గడ్డికోస్తుండగా పాము కాటేసింది. దీంతో రైతు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన స్థానికులు బాధితున్ని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె మండలం వలసపల్లె పంచాయితీ లక్ష్మీపురానికి చెందిన రమణమ్మ(50) ఆమె కుమారుడు గంగాధర్(30)లు గురువారం సొంత పనులపై ద్విచక్రవాహనంలో మదనపల్లెకు బయలుదేరారు. వీరి వాహానానికి కుక్క అడ్డురావడంతో తప్పించబోయి బోల్తా పడింది. ప్రమాదంలో తల్లీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

గర్భిణీ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

అత్తింటి వేధింపులు భరించలేక మనస్తాపం చెందిన ఓ గర్భిణీ గన్నేరుపప్పు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లెకు చెందిన బాబు, వెన్నెల(18)లు మూడేళ్ళుగా ప్రేమించుకుంటూ కొద్దిరోజులు క్రితం ప్రేమ వివాహం చేసుకొన్నారు. వెన్నెల ప్రస్తుతం గర్భిణీ. కొద్ది రోజులుగా అదనపు కట్నంకోసం భర్త, అత్తమామలు లక్ష్మయ్య, ఈశ్వరమ్మ వేధిస్తుండడంతో మనస్థాపంకు గురై ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. గమనించిన కుటుంబీకులు 108లో మదనపల్లె జిల్లాఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

మహాత్మ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

– ఆర్యవైశ్య మహాసభ ఏపీ లీగల్ సెల్ అడ్వైజర్ పి.వి.ఎన్.ప్రసాద్

బద్వేలు అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మా గాంధీజీ పై ఏపీ ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదని ఆర్యవైశ్య మహాసభ ఏపీ లీగల్ సెల్ అడ్వైజర్ పి.వి.ఎన్.ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీజీ మహాత్ముడు, జాతిపిత అని, డా॥ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతే అని, వారు ప్రజల కోసమే జీవించిన మహనీయులని, వారిని అడ్డం పెట్టుకొని ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్ ప్రజల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని భేషరతుగా క్షమాపణ చెప్పని పక్షంలో ఆర్యవైశ్య లందరితో కలిసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. జాతి పిత మహాత్మా గాంధీజీ పై అనుచిత వ్యాఖ్యలు చేపడం ఎంత మాత్రం సరి కాదని, విక్టర్ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు యావత్ ప్రజలందరి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. నిస్వార్థంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీజీ తన ప్రాణాన్ని పణంగా పెట్టి భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన గాంధీజీని కించ పరుస్తూ ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్ మాట్లాడడం భారత జాతిని, మహా త్మా గాంధీ అభిమానులను అవుమానించినట్లు అని, తక్షణమే ఎస్సీ కమీషన్ పదవికి రాజీనామా చేయాలన్నారు.

స్వయం ఉపాధి కల్పించేందుకే శిక్షణ కార్యక్రమం

ములకల చెరువు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకే గాంధీ గ్రామీణ అభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేతి వృత్తులపై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డ్ ఆధ్వర్యంలో ములకల చెరువు గాంధీ గ్రామీణ అభివృద్ధి సంస్థ తరుపున బుధవారం 30 మంది మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 15 రోజులకు ఒక్కో బ్యాచ్ చొప్పున 45 రోజుల పాటు 3 బ్యాచ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించడం సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లాలో ఇలాంటి శిక్షణ కార్యక్రమం మొదటిసారిగా ములకల చెరువులో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ వినోద్‌కుమార్, ఇండియన్ బ్యాంక్ వెంకట్, శ్రీనివాస్ తేజ్ పాల్గొన్నారు.

వైవీయూ విభాగాలను పరిశీలించిన న్యాక్‌ప్రీ అడ్వయిజరీ కమిటీ

వైవీయూ అక్టోబర్ 27, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను న్యాక్ అడ్వైజరీ కమిటీ పరిశీలించి మార్గనిర్దేశం చేసింది. అడ్వైజరీ కమిటీ చైర్మన్ నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య జి రాజా రామిరెడ్డి, కర్నూల్ క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, అబ్దుల్ హాక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి.ఎఫ్ .రెహ్మాన్, తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ఆచార్యులు వై.వి.రామిరెడ్డి, మైసూరు విశ్వవిద్యాలయం మాజీ డిన్ ఆచార్య బాలసుబ్రమణియన్లు గురువారం విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మునగల సూర్య కళావతి, కుల సచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, ప్రధానా చార్యులు కె.కృష్ణా రెడ్డి కలిశారు. వీరికి విశ్వవిద్యాలయం తరపున పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐక్యూ ఏసీ సంచాలకులు ఆచార్య ఎనమ్ వి శంకర్ వివరించారు. అనంతరం అధ్యాపకులతో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య షావలి ఖాన్ అకడమిక్ పరంగా అభివృద్ధిని వివరించారు. అనంతరం హ్యూమానిటీస్, సైన్స్, కామర్స్ విభాగాలకు వెళ్లి శాఖల వారీగా రికార్డుల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించి విలువైన సూచనలు చేశారు. న్యాక్ అత్యుత్తమ గ్రేడ్ సాధించేందుకు మార్గనిర్దేశం చేశారు. ఇందులో ఐ క్యు ఏసీ ప్రతినిధులు, డీన్‌లు,అన్ని శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమితో మహిళలకు శుభం కలగాలి

– ఎమ్మెల్యే సతీమణి కవితమ్మ

తంబళ్లపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

పవిత్రమైన మల్లయ్యకొండ మహా శివుని ఆశీస్సులతో కార్తీక పౌర్ణమి వేళ మహిళలకు సౌభాగ్యంతో పాటు శుభం కలగాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి సతీమణి కవితమ్మ ఆకాంక్షించారు. గురువారం మహా శివుని దర్శించుకొని కార్తీక పౌర్ణమి పూజలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సూర్యకిరణాలు మహాశివుని లింగంపై పడే దృశ్యం ఆమె దర్శించుకొని పునీతు లయ్యారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నోములు నోచుకోవడానికి మమిళలు పెద్ద ఎత్తున హాజరవుతారని వారికి ఎలాంటి అసౌ కర్యం లేకుండా దేవాదాయశాఖ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో సహకరించాలని కవితమ్మ సూచించారు. ఆమె వెంట మల్లయ్య కొండ ఆలయ కమిటీ చైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖాధికారి కొండ కిట్ట, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తరల్ విద్యా బోధనతో సత్ఫలితాలు

తంబళ్లపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో తరల్ కార్యక్రమంతో విద్యార్థులకు విద్యా బోధనతో సత్ఫలితాలు వస్తున్నట్లు శిక్షకులు సుధాకర్, సత్యనారాయణ, యాస నుల్లా, సీఆర్పీ సుధాకర్ తెలిపారు. గురువారం మొదటి విడతలో తరల్ విద్యాబోధన చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 3, 4, 5 తరగతి విద్యార్థుల్లో తెలుగు, గణితం, కథలపై అవగాహన పెరిగి విద్యా ప్రమాణాలు పెరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారి పఠనా సామర్థ్యాన్ని గుర్తించి వారి అభిప్రాయాలతో సులభ తరంగా బోధన ప్రక్రియ సాగించడంతో వారు పూర్తిగా చైతన్యవంతులై మిగతా విద్యార్థులతో సమానంగా రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ రెండో విడతలో నాలుగురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పూర్తి స్థాయిలో అవగాహన పొంది మండలంలో విద్యార్థులందరూ సమాన స్థాయిలో ఎదిగది వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు.

ఓటు నమోదుకు సచివాలయ సిబ్బంది సహకరించాలి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియ పూర్తి చేయడానికి సచివాలయ సిబ్బంది సహకారం తప్పనిసరి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలం లోని స్థానిక ఎంపీడీవో సభాభవనంలో సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను గుర్తించి వారికి ఓటు హక్కును కల్పించే బాధ్యతను సచివాలయ సిబ్బంది తీసుకోవాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా వెన్నపూస రవీంద్రారెడ్డిని బలపరిచిన నేపథ్యంలో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఓటరును నమోదు చేసే ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత మనందపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రామిరెడ్డి, పట్నాయక్, ఉప మండల అధ్య క్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఎస్ఆర్ఐటీ విద్యార్థి ఎంపిక

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల 2వ సంవత్సరం బీటెక్ ఈసీఈ బ్రాంచ్‌కు చెందిన బి.సురేష్‌కుమార్ అనంతపురం, అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల 26వ తేదీన జరిగిన జేఎన్‌టీయూ ఏ ఇంటర్ యూనివర్శిటీ ఖోఖో ఎంపికలలో ప్రతిభ కనబరిచి జేఎన్‌టీయూ-ఏ ఖోఖో జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. వీరు త్వరలో కాకినాడలో జరగనున్న సౌత్‌జోన్ ఖోఖో పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, వీర కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఏవో జగదీశ్వర్‌రెడ్డి, పీడీలు వై.అహ్మద్ బాషా, పీవీఎస్ చరణ్‌రెడ్డి అభినందించారు.

విలువలతో కూడిన విద్య వ్యాసానికి ప్రాధాన్యం

– సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

నేటి తరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాభ్యాసాన్ని నేర్పించాలని సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి సూచించారు. గురువారం కడప నగరంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాల నందు కడప మండల విద్యా శాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో 4 రోజుల పాటు జరుగుతున్న టీచింగ్ అట్ ది రైట్ లెవెల్ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చదువుకు అత్యంత ప్రాధాన్యం ఉందని అయితే చదువుతో పాటు విద్యార్థుల పెద్దల పట్ల గౌరవం గురువుల పట్ల వినయ విధేయతలు అలవాటు చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, గణితం వంటి వాటిపై విద్యార్థులు చిన్నతనం నుంచి మక్కువ పెంచుకొని అత్యున్నత స్థానాలకు బాటలు వేసుకుంటున్నారు. వీటికి ప్రాథమిక విద్యాభ్యాసం అత్యంత కీలకంగా మారుతుందని సూచించారు. ప్రాథమిక స్థాయిలో భాషకు అధిక ప్రధాన్యం ఇవ్వాలని సూచించారు. గణితం లోని చతుర్విధ ప్రక్రియలు, స్పీడ్ అండ్ కరెక్ట్ క్యాలుకులేషన్ విద్యార్థులకు మెదడులో చురుకుతనం వంటి వాటిని రోజు సాధన చేయించాలని సూచించారు. అనంతరం రీసోర్స్ పర్సన్ శివారెడ్డి, బాలానాయుడు, కాంతా వలి టీచింగ్ అట్ ది రైట్ లెవల్ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో కడప మండల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త

ప్రజలందరూ సమిష్టిగా ఆలోచించి అవగాహన పెంచుకొని రొమ్ము క్యాన్సర్‌ను పూర్తిగా అంతమొందించాలని ఫాతిమా కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. అక్టోబరు నెల మొత్తం రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవం సందర్భంగా స్థానిక అక్కాయపల్లిలోని ఫాతిమా కళాశాల పట్టణ ఆరోగ్య శిక్షణ కేంద్రం పరిధిలో రొమ్ము క్యాన్సర్ గురించి పూర్తి సమాచారంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో దాదాపు 30 శాతానికి పైగా ఈ వ్యాధి ప్రభలిందని సమస్యను సాధారణంగానే తీసుకొని వైద్యుల దగ్గరకు వెళ్లకుండా నిర్లక్ష్యం చేయడం వలన కలిగే ప్రమాదం 3 లేదా 4వ దశలోకి మారి జీవితాలను అంతం చేస్తూ వారి కుటుంబాలను అతలాకుతలం చేస్తూ ఉన్నాయి. కనుక ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఏ మాత్రం అనుమానం ఉన్నా వైద్యుని దగ్గరకు వెళ్లి తగిన పరీక్షలు చికిత్స చేయించుకోవాలని డా.చంద్రశేఖర్ సూచించారు. కార్యక్రమంలో వైద్యులు బేనజీర్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ మెడికల్ సోషియల్ వర్కర్ సుబ్రమణ్యం, జూనియర్ వైద్యులు అబ్బర్ బాషా, కోరం ఆకాంక్ష, నాఫీస్ జిలానీ, అబ్దుల్ హఫీజ్ మాలిక్, ఫర్హాన్ అహ్మద్, అబ్దుల్ తౌహిద్, సనారక్సర్ బేగంతో పాటు సిబ్బంది ధనలక్ష్మీ, పుష్పలత, తహసీన్ పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న బీసీ ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి బ్రహ్మయ్యకు ఆయన కార్యాలయంలోకి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, పులివెందుల, బద్వేలు నియోజకవర్గ ప్రాంతాల్లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని చెప్పారు. ఎస్సీ వసతి గృహాధికారులను బీసీ వసతి గృహాలకు ఇన్‌ఛార్జిగా నియమిస్తున్నారని ఆరోపించారు. సరస్వతీపురం బీసీ బాలికల వసతి గృహంలో ఒక్క అడ్మిషన్ కూడా లేకుండా ఆ వసతి గృహ అధికారిని కృష్ణవేణి ప్రతి నెలా జీతాలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వఉండాల్సి ఉండగా ఉండడం లేదని ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, పీడీ ఎస్‌యూ నగర నాయకులు శ్రీనివాసులరెడ్డి, అల్లా బకాష్, ప్రశాంత్, విక్కీ, సురేంద్ర పాల్గొన్నారు.

ఆటో-ద్విచక్రవాహనం ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దమండ్యం అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని శిద్దవరం సమీపంలోని కొట్టేవాండ్ల పల్లె మలుపువద్ద గురువారం ద్విచక్రవాహనం ఫోర్ వీలర్ ఆటోఢీకొన్నాయి. దీంతో ద్విచక్ర వాహనంలో వున్న వ్యక్తికి తలకు, కాళ్ళకుతీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలిసి సంఘటనా స్థలానికిసబ్బందితో ఎస్‌వెంకటేష్ గాయాలైన వ్యక్తి కలిచెర్ల గ్రామం ఎర్రగుట్టపల్లె వాసి విగంగరాజు(38) తండ్రి కొండప్పగా గుర్తించారు. 108లో మదనపల్లె ప్రభుత్వఆసుపత్రికి తరలించికేసునమోదుచేసి దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని పలుమార్లు చెపు తున్నా వినకపోవడం ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. హెల్మెట్ ధరించి ఉంటే తలకు తీవ

పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పందిళ్లపల్లెలలో ఆయన పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో పేద వాడికి ఒరిగిందేమీ లేదని నవరత్నాలు పథకాలు వైసీపీ కార్యకర్తలకు తప్ప అర్హులకు అందలేదన్నారు. ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 కాదు కదా 10 సీట్లు కూడా రావన్నారు. అమరావతి రాజధాని ప్రజల్లో నాటుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, రమణ, బీసీ సెల్ బడుగు వాసుదేవుడు, భద్రరాజు నారాయణ, మదన్‌మోహన్, కోడూరు శ్రీనివాసన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, రెడ్డయ్య, రాజు, సుధాకర్ రాజు, హుసేన్, గంగయ్య, శ్రీరాములు, రామాంజనేయులు, సర్పంచి కేశవ, విజయభాస్కర్, కృష్ణ , రామచంద్రయ్య, అజంతుల్లా, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సత్రం స్కూల్ నందు నియోజకవర్గస్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు సంబంధించి ఎంపిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఇందుకు సంబంధించి మూడురోజుల పాటు వాలీబాల్, బ్యాట్మింటన్, టెన్నికాయిట్, ఖోఖో, త్రోబాల్, కబడ్డీ, తదితర క్రీడలకు సంబంధించి ఎంపిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ ఎన్నికైన క్రీడాకారులు ఇల్లాస్థాయిలో నిర్వహించబోయే పోటీలకు ఎంపిక కావడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, హెడ్‌మాస్టర్లు చంద్రశేఖర్, ప్రభాకర్, రిటైర్డ్ పీఈటీ కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయికి ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు

వేంపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త :

పులివెందుల సత్రంస్కూల్‌లో నిర్వహించిన జోనల్‌స్థాయి అండర్14 త్రోబాల్‌లో శివారెడ్డి జయప్రదీప్, సుకుమార్,లు జోనల్‌స్థాయి నుండి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. అలాగే ఖోఖో విభాగంలో యశ్వంత్, బ్యాట్మింటన్ విభాగంలో ప్రేమ్‌సాగ్, హరిచరణ్, అండర్17 త్రోబాల్ విభాగంలో రెడ్డెప్ప, ప్రశాంత్, తేజేశ్వర్, ఖోఖో విభాగంలో సురేష్‌కుమార్‌రెడ్డి, చరణ్‌తేజ్‌లు ప్రతిభను సాధించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్యరెడ్డి, చేతన్‌రెడ్డి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

రెండుపాఠశాలల్లో విద్యా కమిటి ఛైర్మన్ ఏకగ్రీవం

రామాపురం.అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని గోపగుడి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గువ్వల చెరువు ఎంపియుపి తెలుగు పాఠశాల నందు గురువారం విద్యాకమిటి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మెంబర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో గోపగుడి పల్లె పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీనరసింహరాజు పరిశీలకుడిగా వచ్చారు. ఛైర్మన్‌గా తమటం పల్లి రామ్మోహన్, వైస్ ఛైర్మన్‌గా అబ్బు వెంకటలక్ష్మీ మరో 13 మంది మెంబర్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే గువ్వలచెరువు తెలుగు పాఠశాల నందు గొర్లముదివీడు జెడ్‌పి హై స్కూల్‌కు చెందిన ప్రధానోపాధ్యాయుడు రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాకమిటి ఛైర్మన్ ఎర్రనాగి ఓబయ్య, వైస్ ఛైర్మన్‌గా రమణమ్మల చేత మరో 13 మంది కమిటి మెంబర్‌ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటి ఛైర్మన్‌లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇలియాజ్, నాగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కుపైన అవగాహన

రాయచోటి టౌన్.అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాయచోటి పట్టణ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి మండల సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్‌లకు, వెల్ఫేర్ సెక్రటరీలకు గ్రాడ్యుయేట్, ఎంఎల్‌సి ఎన్నికల ఓటు హక్కు పైన ఎంపిడివో మల్‌రెడ్డి, అవగాహన కల్పించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. త్వరగా ఓటర్లు నమోదును వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఓటర్లు నమోదు కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో ఏపిఐఐసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్ కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాల్ నాయుడు మరియు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం

విద్యుత్తు ఎస్ఈ మునిశంకరయ్య

కడప ఏడురోడ్లు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

డయల్ యువర్ ఎస్ఈలో వచ్చిన సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తానని ఎస్ఈ మునిశంకరయ్య అన్నారు. స్థానిక విద్యుత్తు భవన్‌లోని ఎస్ఈ చాంబర్‌లో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి దాదాపు 11 సమస్యలు ఫోన్ ద్వారా విద్యుత్తు వినియోగదారులు తెలిపారన్నారు. కడప, ఖాజీపేట, చెన్నూరు, ప్రొద్దుటూరు, కమలాపురం, రాజంపేట చక్రాయపేట మండలాల నుంచి తమ సమస్యను తెలిపారు. లైన్లకు సంబంధించి 1, బిల్డింగ్ 3, వ్యవసాయం 4, స్తంభాలు 1, కొత్త విద్యుత్తు సర్వీసులు 1, అంతరాయంపై 1 సమస్య వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు సుబ్రమణ్యం, జీవీ సుబ్బారావు, జేఈ లావణ్య పాల్గొన్నారు.

గ్రామదేవత సపలమ్మను దర్శించుకున్న మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం.అక్టోబర్ 27 ప్రభాతవార్త



గురువారం సాయంత్రం రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండల కేంద్రంలోని బలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామదేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు రాయచోటి తేదేపా నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు శంకర, మల్‌రెడ్డి, సిద్దయ్య, జనార్దన్, నరసింహ, బాలాజి శివ, నాగభూషణ, వెంకటరమణ, కరుణాకర్, వేణుగోపాల్, లక్ష్మీరెడ్డి, నాగరాజ, జయన్న, ఉత్తన్న, వెంకటస్వామి, కృష్ణారెడ్డి, వేణు, శ్రీనివాసులు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, తోహిద్, తాజుద్దీన్ ఖాన్, సైపుల్లాఖాన్, తంజీర్ ఖాన్,షాబుద్దీన్‌ఖాన్, వాజీద్ పాల్గొన్నారు.

నిధులు లేవు సమస్యలు ఎలా పరిష్కరించాలి

-మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల నిలదీత

సంబేపల్లె.అక్టోబర్ 27 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామంటే చిల్లిగవ్వ నిధులు లేవు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలంటూ గురిగింజకుంట సర్పంచ్ రఘునాథ రెడ్డి తెలియజేశారు. బుదవారం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిడివో నరసింహులు మండల ఉపాధ్యక్షుడు పొత్తూరి రవీందర్ నాయుడు డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాఖల వారిగా అధికారులు వారు ప్రస్తుతం చేపడుతున్న పనులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. గ్రామాల వారిగా వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎంపిటిసిలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలను తొలగించేది విద్య మాత్రమే

తిరుమల ట్రస్ట్, బెంగుళూరు వారి సేవలు అభినందనీయం

– తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివి నపుడే ఉన్నత శిఖరాలకు చేరు కోగలరని బద్వేలు తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, మండల విద్యా శాఖాధికారి నిమ్మకాయల చెన్నయ్య అన్నారు. గురు వారం తిరుమల ట్రస్ట్, బెంగుళూరు వారి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని గోరీ శంకర్ నగర్‌లో కోటిరెడ్డి నగర్ ఎంపీపీ పాఠశాలలోని 70 మంది విద్యార్థుల కు అన్ని రకాల విద్యా సామాగ్రిని తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దారు మల్లిఖా ర్జున రెడ్డి, ఎంఈవో చెన్నయ్య, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బా రావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరీ సాయి రెస్టారెంట్ అండ్ బార్ అధినేత బ్రహ్మదేవుని యర్రంరెడ్డితో పాటు పలువురికి పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బాల ఓబన్న, ఉపాధ్యాయులు చాటకొండు సుబ్బారావు, నరేం ద్ర కుమార్ పాఠశాలలో నెలకొన్న చిన్నపాటి సమస్యలను పరిష్కరించాలని తహ సీల్దారు దృష్టికి తీసుకుపోయారు. అనంతరం తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్, బెంగుళూరు వారు గత 10 సంవత్సరాలుగా బద్వే లు ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన అన్ని రకాల విద్యా సామాగ్రిని వితరణ చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం ఎంఈవో చెన్నయ్య మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాభ్యాసం నేర్పించాలన్నారు.ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరీ సాయి రెస్టారెంట్ అండ్ బార్ అధినేత బ్రహ్మదేవుని యర్రంరెడ్డి లు మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్ వారు మంచి గొప్ప మనసుతో విద్యా దానానికి కృషి చేయడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజా, చిట్టెం వేణుగోపాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

చిట్వేలి, అక్టోబరు 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం 'ప్రథమ్' సంస్థ ద్వారా నిర్వహిస్తున్న టిఎఆర్ఎల్ కార్యక్రమంలో భాగంగా చిట్వేలిలో కార్యక్రమ డైరెక్టర్ ఎంఇఒ మహేశ్వర రావు, కోఆర్డినేటర్ హెచ్ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ శిక్షణ తరగతులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ 4 రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో 3 నుంచి 5 తరగతుల పిల్లల్లో వెనుకబడిన వారికి తెలుగు, గణితంలో ప్రతిరోజు 2గంటల పాటు ప్రత్యేక బోధన కొనసాగుతుందని అన్నారు. తెలుగు చదవడం, రాయడం, గణితంలో మూడంకెల సంఖ్యను గుర్తించడం, చతుర్విధ ప్రక్రియలను చేయడం ముఖ్యంశాలుగా 100 రోజుల పాటు ఈ బోధన సాగుతుందన్నారు. మూడు దశల్లో పరీక్షల ద్వారా పిల్లల ఉత్తీర్ణతను పరీక్షిస్తామని వారు అన్నారు. కరోనా సమయంలో చదువులో వెనుకబడ్డ విద్యార్థులను ముం దంజలో నిలపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఉపాధ్యాయులు చెన్నకేశవరెడ్డి, ఫక్రుద్దీన్, బాలాజీ, రాజేష్, మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

'వార్త' కు స్పందన

ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

బద్వేలు, అక్టోబరు 27 ప్రభాతవార్త :

రెండు రోజుల క్రితం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన సెలవుల్లో కబ్జాలకు యత్నం అనే కథనానికి రెవిన్యూ అధికారులు స్పందించి కబ్జా స్థలాల్లో హెచ్చరిక బోర్డులను గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. బద్వేలు, గోపవరం మండలాల్లో సెలవు దినాలు వచ్చాయంటే కబ్జాలకు యత్నాలు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయి. సెలవు దినాలను లక్ష్యంగా చేసుకొని కబ్జాలకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గోపవరం మండలం గోపవరం రెవిన్యూ పరిధిలోని ఇసుక డంప్ యార్డు పక్కన గల సర్వే నెంబర్ 1988/1 లో రాత్రికి రాత్రే కంచె ఏర్పాట్లు ముమ్మరంగా సాగిస్తున్నట్లు వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతాలను పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగినట్లు సమాచారం. గోపవరం తహసీల్దారు సెలవుపై వెళ్ళడంతో క్రిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విషయం తెలుసుకున్న తహసీల్దారు కబ్జాకు గురైన ప్రాంతాలను పరిశీలించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

శెట్టిపల్లె స్కూల్ కమిటి ఎన్నికలలో నిబంధనలకు పాతర

-ఏడు తరగతులలో 21 మంది సభ్యులు ఎంపిక -అబ్జర్వర్ తీరుపై ఆందోళన చేసి కారును అడ్డుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

-స్కూల్ కమిటి ఎన్నికలలో టిడిపి వర్గానిదే పైచేయి

సంబేపల్లె.అక్టోబర్ 27 ప్రభాతవార్త

శెట్టిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్ఎంసి సభ్యుల ఎంపికలో గురువారం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాల్సిన అబ్జర్వర్ నాగమల్లారెడ్డి అందుకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మూడు నుంచి పదవ తరగతి వరకు 189 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ 189 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు గాను 170 మంది హాజరయ్యి సంతకాలు చేశారు. వైసిపి వర్గానికి చెందిన సభ్యులు కొంతమంది ఎన్నికలను బైకాట్ చేసి వెళ్లిపోయారు. దీంతో మూడవ తరగతిలో 11 మంది విద్యార్థులకు గాను పది మంది హాజరయ్యి సంతకాలు చేసి కొంతమంది బయటకు వెళ్లారు. ముగ్గురు మిగలడంతో కొరంలేదని అబ్జర్వర్ మూడవ తరగతి ఎన్నికలను వాయిదా వేశారు. బయటకు వెళ్లకుండా నిలపాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు మిన్నకుండిపోయారు. మిగిలిన నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతిలో ముగ్గురు చొప్పున 21 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నిక పూర్తి కావడంతో ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నుకోవాలని ఎస్ ఎం సి సభ్యులు కోరడంతో మూడో తరగతిలో కోరం లేక వాయిదా పడిందని అది నిర్వహించిన తర్వాత ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎంపిక జరుపుతామని అబ్జర్వర్ తెలపడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎస్ఎంసి సభ్యులుగా ఎంపికయినట్లు కనీసం దృవపత్రమయినా ఇచ్చి వెళ్లాలని ఆయన కారును అడ్డుకున్నారు. ఎంపికయిన 21 మంది సభ్యులకు అబ్జర్వర్ దృవ పత్రం ఇవ్వడంతో శాంతించారు. టిడిపి మల్లు నరసారెడ్డి వర్గీయులు పైచేయి సాధించడంతో ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి వర్గీయులు బాణ సంచా పేల్చి సంతోషంతో మిఠాయిలు పంచుకున్నారు. డీఈవో ఆదేశాల మేరకు కోరం లేనందున ఎన్నికలను వాయిదా వేస్తున్నామని తిరిగి డీఈవో ఆదేశిస్తే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికతో పాటు మూడవ తరగతి సభ్యులు ఎంపిక నిర్వహిస్తామని అబ్జర్వర్ నాగమల్లిరెడ్డి తెలిపారు. డిస్పీ శ్రీధర్, రూరల్ సీఐ లింగప్ప, కలకడ, సుండుపల్లె, సంబేపల్లె ఎస్ఐలు, పోలీస్ బందోబస్తుతో నిర్వహించారు. దిగువ మాదిగపల్లె ప్రాథమిక పాఠశాల కమిటి ఎన్నిక వాయిదా పడినట్లు ఎన్నికల అబ్జర్వర్లు తెలిపారు.

క్రీడల్లో మండల స్థాయి ఎంపికలు

అట్లూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కమలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అట్లూరు మండల స్థాయి ఎంపికలను జిల్లా విద్యా శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా స్కూల్ గేమ్స్ శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ కమలకూరు పాఠశాల, సోమేశ్వరపురం ఉన్నత పాఠశాల, కమలకూరు ఉన్నత పాఠశాల, అట్లూరు కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలల్లో 14 నుండి 17 సంవత్సరాల లోపు బాల, బాలికలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా వాలీబాల్, త్రో బాల్, కబడ్డీ, కోకో, టెన్నికాయిట్ మరియు పరుగు పందెం, జంపింగ్, త్రోయింగ్‌తో పాటు వివిధ క్రీడలలో బద్వేలు నియోజకవర్గ స్థాయి ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28వ తారీఖున జరగబోవు నియోజకవర్గ స్థాయి ఎంపికలలో పాల్గొంటారని కమలకూరు ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కొండయ్య, రమేష్ యాదవ్, గీతా వాణి, ప్రమీల, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్ చెక్‌పోస్టును ప్రారంభించిన డిఎస్పీ

రామాపురం.అక్టోబర్ 27 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ భవనాన్ని గురువారం అన్నమయ్య జిల్లా డిఎస్పీ శ్రీధర్, లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్, ఎస్ఐ జయరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ 40వ జాతీయ రహదారిలో అక్రమ రవాణా అరికట్టడానికి ఎస్పీ ఆదేశాల మేరకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో ఈ చెక్‌పోస్ట్ జిల్లా బార్డర్ చెక్‌పోస్ట్‌కు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అక్రమ రవాణా అరికట్టడం కోసం సిబ్బందికి మంచి సదుపాయం కల్పించామన్నారు. కార్యక్రమంలో చెక్‌పోస్ట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటికి ఎంపికైన సుమంత్

హెచ్ఎం నిర్మలాదేవి, ఉపాధ్యాయులు అభినందనలు

చిట్వేలి, అక్టోబరు 27 ప్రభాతవార్త

త్రిబుల్ ఐటికి రెండోసారి జరిగిన ఎంపికల్లో చిట్వేలి మండల పరిధిలోని పోలోపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణుడైన విద్యార్థి మట్టా సుమంత్ శ్రీకాకుళం త్రిబుల్ ఐటి ప్రాంగణానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోఆధ్యాయురాలు నిర్మలాదేవి తెలిపారు. గురువారం తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థి సుమంత్‌ను పుష్పగుచ్చంతో అభినందించారు. చదువులో ఇదే పట్టుదలతో రాణించి ఉన్నత స్థానానికి చేరాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరినాథ్, సుజాత, సుబ్రహ్మణ్యం, పవనకుమారి, బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో నానో యూరియా : ఎఒ శ్రీధర్

చిట్వేలి, అక్టోబరు 27 ప్రభాతవార్త

నానో యూరియా (ద్రవ రూపంలో) అందుబాటులోకి రావడం రైతులకు ఎంతో ఉపయోగకరమని గురువారం మండల ఎఒ శ్రీకర్ పేర్కొన్నారు. పంట పెరుగుదలలో ప్రధాన పాత్రను పోషించే యూరియా ఇది వరకు ఘన రూపంలో లభించేదని, ప్రస్తుతం 500 ఎంఎల్ పరిమాణంలో నానో యూరియా ప్రతి రైతుభరోసా కేంద్రంలో 6 లీటర్ల మేర అందుబాటులో ఉన్నదని అన్నారు. ఇది సూక్ష్మ బిందు నీటి సేద్యానికి, పంటలపై పిచికారికి అనుకూలంగా ఉంటుందని కావల్సిన రైతులు తమ గ్రామ పంచాయతి పరిధిలోని ఆర్‌బికెలో పొందవచ్చునని అన్నారు. ఇందులో రాజుకుంట ఎఒ శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

పొలంబడి క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారులు

వీరబల్లి, అక్టోబర్ 27ప్రభాతవార్త:

ఓదివీడు గ్రామంలోని వరి, పొలంబడి క్షేత్రాన్ని కె వికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వరిలో ప్రస్తుతం ఆకు ఎండు తెగులు, మెడ విరుపు తెగులు అధికంగా ఆశిస్తుందన్నారు. ఈ తెగుళ్ల నివారణకు టేబ్యునోనజోల్ 50 శాతం, ట్రైస్ట్రోఎ ట్రోలేషన్ 25 శాతం మందును 0.75 గ్రామాల లీటర్ నీటికి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు.

మొహరం వేడుకలు జరుపుకునే స్థలం అక్రమణపై తహశీల్దార్‌కు వినతి

వీరబల్లి, అక్టోబర్ 27ప్రభాతవార్త:

పురాతన కాలంగా అనవాయితీగా మట్లి పెద్దూరు, కావలిపల్లి ఇరువురు గ్రామస్తులు పీర్ల పండుగ (మొహరం) వేడుకలు జరుపుకొను సర్వే నెం.1190-1 య.5.42 సెంట్లు, సర్వే నెం.1190-4 య.0.92 సెంట్లు స్థలం అక్రమణకు గురైందని గురువారం తహశీల్దార్‌కు ఇరువురు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ మట్లి, ఓదివీడు పంచాయతీల సరిహద్దు రామాపురం వద్ద ఉన్న స్థలంలో పురాతన కాలంగా పెద్దల అనవాయితీగా మొహరం వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆ స్థలం అక్రమణకు గురైందని, అక్రమణ దారుని నుండి కాపాడి రెండు గ్రామస్తులు, చుట్టు పక్కల ప్రజలు దైవంగా భావించే ఆ స్థలాన్ని పీర్ల పండుగకు కేటాయించాలని కోరారు.

రెండు పిల్లర్ల బ్రిడ్జీ కట్టలేని ప్రభుత్వం

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తుందా

జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

రెండు పిల్లర్లను పూర్తి చేయలేని ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్మించగలదా అని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం మండల పరిధిలోని గూడెం చెరువు వద్ద నుంచి రాజీవ్ నగర్ కాలనీ, పొన్నతోట, మైలవరం ప్రాజెక్టు, వేపరాల, దొమ్మరనంద్యాల, మోరగుడి మీదుగా 16 గ్రామాల ప్రజలు పాదయాత్ర చేపట్టారు. ఇందుకు భూపేష్‌రెడ్డి సంఘీభావం తెలిపి జమ్మలమడుగు వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ